పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరం

నివాళులర్పించిన కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-విజయనగరం: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన, పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరమని కలెక్టర్ ఎ.సూర్యకుమారి కొనియాడారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో, గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగువారి కోసం ప్రాణాలు వదిలిన పొట్టి శ్రీరాములు, తెలుగుజాతి ఉన్నంత వరకు అమరజీవిగా నిలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, సిపిఓ పి.బాలాజీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి, పంచాయితీరాజ్ ఎస్ఇ బిఎస్ఆర్ గుప్త, జిల్లా పర్యాటకాధికారి పిఎన్‌వి లక్ష్మీనారాయణ, జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. తెలుగుజాతి కోసం, పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరజీవి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.

అప్పటివరకు మద్రాసీలుగా పిలవ బడ్డ తెలుగువారికి ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని, తద్వారా తెలుగు జాతికి ఒక గుర్తింపును, గౌరవాన్ని పొట్టి శ్రీరాములు సమపార్జించారని అన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి డిప్యూటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, జిల్లా పంచాయితీ అధికారి నిర్మలాదేవి, జెడ్‌పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం రూరల్ : తెలుగు ప్రజల కోసం, రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కేంద్ర మాజీ మంత్రి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యులు అశోక్ గజపతిరాజు కొనియాడారు. గురువారం విజయనగరం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పిస్తే.. ప్రస్తుత ప్రభుత్వం ఆ భాష లేకుండా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రాన్ని విడదీసి కాంగ్రెస్ తప్పు చేస్తే వైసీపి రాష్ట్రాన్ని నాశనం చేస్తోందని విమర్శించారు. మహానుభావుల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఆక్షేపించారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు ఐవిపి రాజు, బొద్దల నర్సింగరావు , కర్రోతు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు .

శృంగవరపుకోట : ఎస్.కోట గాంధీ పార్కు ఆవరణలో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు, వాసవీక్లబ్ సభ్యులు పూలమాలలు వేసి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకల సందర్భం గా ఆయన త్యాగ నిరతిని ఆర్యవైశ్యులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల ఆర్యవైశ్య అధ్యక్షులు హనుమాన్ శెట్టి నానాజీ, కార్యదర్శి కోనేటి మూర్తి, సంయుక్త కార్యదర్శి బాలనాగ శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జామి: ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని గజపతి నగరం నియోజకవర్గంలోని మండల టీడీపీ ఆద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. భీమసింగిలో మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి గజపతినగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డా. కె.ఎ.నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శి దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి కొత్తలి సూర్యారావు, ముకుంద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషి పటేల్, పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

బాడంగి/తెర్లాం: మండలంలో గురువారం ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బాడంగి గ్రంథాలయంలో బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ అధ్వర్యంలో ఆ మహనీయులు చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రవిబాబు, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ కలిసి స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు ఘన నివాళులు అర్పించారు.

గజపతినగరం : తెలుగువారికి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గజపతినగరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

డిజైనైనా మార్చండి ... భూమికి బదులు భూమి ఇవ్వండి...

గుడివాడ, దబ్బిరాజుపేట రైతుల డిమాండ్

విశాలాంధ్ర-వేపాడ: పోలవరం ఎడమ కాలువ రూపకల్పనను మార్చాలని, లేకుంటే భూమిని కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి నైనా ఇప్పించాలంటూ గుడివాడ,దబ్బిరాజుపేట, గ్రామ రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని గుడివాడ, దబ్బిరాజుపేట గ్రామాల్లో పోలవరం ఎడమ కాలువ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి. సుదర్శన్ దొర ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో పోరాట కమిటీ కన్వీ నర్ చల్లా జగన్ తో పాటు పోరాట కమిటీ నాయకులు రైతు పెద్దలు పలు అభ్యంతరాలను తెలియజేశారు. గుడివాడలో ఆయన మాట్లాడుతూ వేపాడ నుండి శృంగవరపుకోట మండలం వీర నారాయణ వరకు ప్రస్తుతం రూపొందించిన రూపకల్పనకు బదులు కొద్దిగా పైనుంచి వెళ్లేట్లు మారిస్తే దబ్బిరాజుపేట, కరకావలస, గుడివాడ, జాకేరు రామస్వామిపేట,రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఉన్న డిజైన్ పైనుంచి మారిస్తే అదనంగా నాలుగు మీటర్ల లోతు మాత్రమే తవ్వాలని తెలిపారు. అలాగే కాలువలో భూమి కోల్పోయిన రైతులకు బదులుగా గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కోరారు. గుడివాడ, దబ్బిరాజుపేట గ్రామాల రైతుల డిమాండ్లు,అభ్యర్థనలు న్యాయమైనవేనని పోలవరం ఎడమ కాలువ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ బి.సుదర్శన్ అంగీకరించి అధికారులకు తెలియజేస్తామన్నారు కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణంరాజు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామలక్ష్మి, సర్పంచ్ మిడతాన గోపి,దబ్బిరాజుపేట సర్పంచ్,మాజీ సర్పంచ్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూయల్ స్పోర్ట్స్ మీట్లో పాల్గొని బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : రామభద్రపురంలో గల గ్లోబల్ వ్యూ స్కూల్, జూనియర్ కాలేజీలో గురువారం నిర్వహించిన ఎన్యూయల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు హాజరయ్యారు. ఇటీవలే స్కూల్లో నిర్వహించిన క్రికెట్ కబడ్డీ వాలీబాల్ ఖోఖో క్రీడా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే శంబంగి చే ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ గ్లోబల్ వ్యూ స్కూల్లో యాజమాన్యం విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే క్రీడలను కూడా నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికల్లాసం పెరిగి ఉత్సాహవంతులుగా ఉంటారని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు,బొబ్బిలి జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,పోల వెంకట రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువు గర్భంలో ప్రహరీ : ఏ అధికారికీ పట్టదని రైతుల ఆరోపణ

విశాలాంధ్ర-పూసపాటి రేగ: చెరువు గర్భంలో ప్రహరీ నిర్మాణం చేస్తున్నారంటూ స్థానిక ఎమ్మార్వో కి కంది వలస కు చెందిన గంగమ్మ చెరువు ఆయికట్టు రైతులు ఫిర్యాదు ఇచ్చారు. గురువారం కందివలస కు చెందిన గంగమ్మ చెరువు ఆయకట్టు రైతులందరూ తమ చెరువుకి వెళ్లే దారిని దేశెట్టి వెంకట అప్పారావు తండ్రి లేటు అప్పారావు అనే వ్యక్తి అక్రమంగా ప్రహరీకి అనుకొని ఉన్న స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నాడని 2009లో ఇలాగే ఆక్రమించి రోడ్డు కట్టడానికి ప్రయత్నిస్తే అప్పటి తాసిల్దార్ కొలతలు ఏపించి రాళ్ల పాతి హద్దులో ఉన్నదని నిర్మాణాన్ని ఆపివేశారు మళ్లీ ఇన్నాళ్ల తర్వాత ఎవరి అండదండలో చూసుకొని నిర్మాణ పనులు చేపడుతున్నారని రైతుల ఆరోపించారు ఈ విషయంపై వినతిపత్రం తీసుకున్న తాసిల్దార్ ఇమిడి భాస్కరరావు నిర్మాణదారులకు వెంటనే నిర్మాణాన్ని నిలిపివేసి వచ్చి తనని కలవాల్సిందిగా చెప్పమని వీఆర్వో ని పంపినట్లుగా తెలిపారు. ఇరు పార్టీలు వచ్చిన తర్వాత సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలిపారు ఫిర్యాదు ఇచ్చిన వారిలో పిడుగు కృష్ణ పిడుగు శ్రీను రైతులు ఉన్నారు.

సత్యా కళాశాలలో పెస్ట్ కంట్రోలింగ్ పరిశ్రమలు

ఫ్యూచర్ ఆపర్చునిటీస్ పైన అవగాహన

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: తోటపాలెంలో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం పెస్ట్ కంట్రోలింగ్ పరిశ్రమలు, వాటిలో ఉండే ఉద్యోగ అవకాశాలు మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు కు రిసోర్స్ పర్సన్ గా ఎన్వియు కంపెనీ హైదరాబాద్ లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్న డాక్టర్. ప్రవీణ్ కుమార్ కాత్రాజు వచ్చి పై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు తృతీయ సంవత్సరం డిగ్రీ చదువుతున్న కెమిస్ట్రీ విద్యార్థులందరికీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ప్రవీణ్ గారు పెస్ట్ కంట్రోలింగ్ ఎలా చేయాలి దానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి అలాగే ఈ పరిశ్రమల్లో ఉండే ఉద్యోగ అవకాశాలు ఏమిటి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఎలా ఉంటాయి? వాటిలో ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా ఉంటాయి అనే అంశాలపై విద్యార్థులకు పూర్తి అవగాహనను కల్పించారు. విద్యార్థులు ఒక ఫార్మా కంపెనీలు పైన ఆధారపడకుండా ఇటువంటి పరిశ్రమలు కూడా కల్పించే ఉద్యోగ అవకాశాలపై అవగాహన కోసమే ఈ సదస్సును ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవమని తెలియజేశారు.

బంగార్రాజుపేటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి ..

విశాలాంధ్ర-డెంకాడ:రాష్ట్రంలో ప్రజలుకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేందుకు నెల్లిమర్ల నియోజకవర్గం ఇంఛార్జ్ పతివాడ నారాయణ స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు అధ్యక్షతన డెంకాడ మండల టీడీపీ ఆధ్వర్యంలో బంగార్రాజుపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అవలంబిస్తున్న అన్యాయాలను అక్రమాలను ఎండగడుతూ పేదలకు అవసరమైన నిత్యవసర సరుకులు పెరుగుదల వ్యాపారులకు జీఎస్టీ వాత ఇసుక కొరత వలన పేదలు ఎవరు ఇల్లు నిర్మించుకోలేకపోతున్నారని, గ్రామాల్లో ఉపాధి లేక పేద వారందరూ వలసలు తరలిపోతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో డెంకాడ మండల మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ మాజీ ఏఎంసి వైస్ ఛైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి, మోదవలస గ్రామ పార్టీ అధ్యక్షులు మునీ పైడయ్య, ఎర్నింటి రాము సన్యాసి తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాఖ డెయిరీ దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-భోగాపురం: భోగాపురం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో పాడి రైతులకు దుప్పట్లు పంపిణీ చేశారు. పాల కేంద్రంలో పాలు పోస్తూ విశాఖ డెయిరీ అందించిన సుఖీభవ కార్డు కలిగిన పాడి రైతులకు భోగాపురం పాలకేంద్రం అధ్యక్షురాలు బాలిపల్లి జ్యోతి దుప్పట్లు పంపిణీ చేశారు. పాడి రైతులకు గత సంవత్సరం సరఫరా చేసిన పాల ఆధారంగా త్వరలోనే డెయిరీ వారి ద్వారా సంక్రాంతి బోనస్ అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ వాసుబాబు, పాడి రైతులు పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

విశాలాంధ్ర-గుర్ల:మండలంలో పాలవలస గ్రామంలో సహజ మరణంతో గొలగాన శ్రీను మృతి చెందడంతో తక్షణ సహాయం నిమిత్తం వైయస్సార్ భీమా పదివేల రూపాయలు నగదును నామిని గంగమ్మకు ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు అందజేశారు. మిగతా రూ.90వేలు నామిని వ్యక్తిగత ఖాతాలో జమ అవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ అశోక్ తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు బి.శ్రీనివాసరావు, రామనాయుడు ఉన్నారు.

సెంచూరియన్ స్నాతకోత్సవానికి గవర్నర్ రాక: విసి జిఎస్ఎన్ రాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వ విద్యాలయం ద్వితీయ స్నాత కోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ విచ్చే యనున్నారని వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు తెలిపారు. గురువారం తన ఛాంబర్లో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 17న ఈ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భం గా ఇంజనీరింగ్, పారా మెడికల్ సైన్సెస్ కు సంబంధించి వివిధ బ్రాంచిలలో టాపర్లకు గవర్నర్ చే బంగారు పతకాలు అందజేయనున్నారన్నారు. గౌరవ అతిథిగా కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి ఎం.సేవల నాయక్ పాల్గొంటారన్నారు. కార్యక్రమానికి ఛాన్సలర్ డాక్టర్ దేవి ప్రసన్న పట్టనాయక్ అధ్యక్షత వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్. వర్మ, డీన్ డాక్టర్ కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ముద్దానపేట గ్రామంలో తారు రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల పెద మానాపురం గ్రామం నుండి ముద్దానపేట గ్రామానికి కోటి నాలుగు లక్షల నిధులతో గురువారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు తారు రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ తారు రోడ్డు వలన చుట్టుపక్కల గ్రామాలకు రవాణా సదుపాయానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, బిఎస్ఎన్ఎల్ టెలికాం డైరెక్టర్ దత్తి చిరంజీవి, వంగర సర్పంచ్ దత్తి అప్పలనాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు వైసిపి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడదాం : టీడీపీ

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రజా సమస్యలపై టీడీపీ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉందని ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ప్రతినిధి చింతల రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయంలో 22 గ్రామపంచాయతీలు చెందిన టీడీపీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తో రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమంపై సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం (చేస్తున్న అరాచకాలను తెలుగుదేశం నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా ఏ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారో ఆ సమస్యలను కరపత్రాలు ద్వారా గుర్తించాలని కోరారు. అలాగే ఇదేం కర్మ పోస్టర్లను 22 పంచాయతీల నాయకులకు పంపిణీ చేశారు అలాగేఈ నెల 23న చంద్రబాబు బొబ్బిలి రానున్న నేపథ్యంలో చంద్రబాబుపర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కరణం విజయ భాస్కరరావు, ఉపాధ్యక్షులు సిరిపురపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చిన్నమ్మ తల్లి మాస్టారు, అధికార ప్రతినిధి బెవర చిన్నారావు, సర్పంచ్ కనిమెరక శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

హై రిస్క్ గర్భిణీలను గుర్తించాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రసవానికి ఏడు రోజులు ముందుగా హై రిస్క్ ఉన్న గర్భిణీలను గ్రామాల్లో గుర్తించి జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలు, పాఠశాలల్లో ఉన్న 10 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త హీనత లోపం లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. హై రిస్క్ ఉన్న రోగులను గుర్తించి జిల్లా ఆసుపత్రికి తరలించాలని అన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం క్రింద గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు ఇంటింటికీ చెత్త సేకరణ రోజువారీగా తప్పకుండా జరగాలన్నారు. చెత్త నుండి సంపద కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. క్లాప్ మిత్రా జీతభత్యాలు సకాలంలో చెల్లించాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్,జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకట రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ దుర్గా కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలో, పనిచేస్తున్న గ్రామ సచివాలయంలో సిబ్బంది సచివాలయాలు పరిధిలో సిబ్బంది సమయ పాలన పాటించాలి గురువారం ఉలిపిరి మరియు పలు గ్రామ సచివాలయం ఇన్చార్జి ఎంపీడీవో ఎల్ వి అప్పారావు పరిశీలించారు ముందుగా గ్రామ సచివాలయం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సచివాలయం సిబ్బంది పనిచేయాలని అన్నారు అనంతరం గ్రామ సచివాలయం సిబ్బంది రికార్డుల్లో పరిశీలచారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది రైతు భరోసా కేంద్ర సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేషకృషి చేసిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం పనిచేసిన మహనీయుడు శ్రీరాములు అని అన్నారు. ఉప్పు సత్యా గ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న మహోన్నతుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జల్లే పల్లి వెంకటరావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, జిల్లా పంచాం యతీ అధికారి బలివాడ సత్యనారా యణ, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ దుర్గా కల్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమానికి అనూహ్య స్పందన: టీడీపి

విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీపిలుపుమేరకు నియోజకవర్గంలో పలుగ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"కార్యక్రమంకు అనూహ్య స్పందన లభిస్తుందని పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ నేత వాడాడ రాము తెలిపారు. గురువారం ఆయన మండలంలో జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విశాలాంధ్రతో మాట్లాడారు.గత మూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ వైఫల్యం, ప్రజల్లో వ్యతిరేఖిత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నియోజక వర్గం ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు, రాష్ట్రపార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపు రెడ్డి జగదీష్ ఆద్వర్యంలో నియోజక వర్గంలో గతంలో బాదుడే బాదుడు కార్యక్రమం ముమ్మరంగా చేయగా, నేడు ఇదేం ఖర్మ ద్వారా ప్రజలు నుండి గ్రీవేన్స్ స్వీకరిస్తూ గ్రామంలో ఉన్నప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని చెప్పారు. ధాన్యంకొనుగోలులో పడుతున్న ఇబ్బందులు చెబుతూ అన్ని గ్రామాల్లో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతతెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగిన తీరు అందరికి తెలుసునని చెప్పారు.ఇప్పుడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం సాగునీటికోసం పట్టించుకోక పోవడంతో ఇదేంఖర్మ అని రైతులు అంటున్నారని తెలి పారు. నిత్యావసర సరకులధరలుపెంపు, గ్యాస్ సిలిండర్ ధర పెంపు ,కరెంట్ చార్జీల పెంపును చూసిన ప్రజలు ఈ ప్రభుత్వం తో ఇదేం ఖర్మ అంటున్నట్లు తెలిపారు. ఎన్నికలు వచ్చే వరకు అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి గతమూడున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైఫల్యం చెందిందో దీనిద్వారా వివరిస్తామని చెప్పారు. నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అని చెబుతామని తెలిపారు.చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే అందరి ప్రధానలక్ష్యమని, దీనికోసం రేయింబల్లు కష్టపడి పనిచేస్తామని చెప్పారు. టీడీపి కార్యక్రమాలకు ప్రజలు,అభిమానులు అన్ని చోట్ల పెద్దఎత్తున హాజరగుతున్నారని చెప్పారు.

రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు గురువారం పార్వతిపురం పట్టణంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు కక్షపూరిత పరిపాలన సాగిస్తున్నారని ప్రతిపక్షాలకు కనీసం మాట్లాడే హక్కును కూడా హరించారని ఆరోపించారు అరెస్టులతో ఎవరు భయపడేది లేదని లేనిపోని కేసులను పెట్టడమే ప్రభుత్వం కృతనిత్యం పెట్టుకుందని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు ఈ రోజు రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతుందని, దీన్ని ప్రజలు గమనిం చాలన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అరాచకాలు, అకృత్యాలు ఎన్నో జరుగుతున్నాయని, వీటన్నింటినీ తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. మరలా తెలుగుదేశం పార్టీకి పూర్వభయం వస్తుందని ఆ దిశగా అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, అరకు పార్లమెంట్ ఎస్సీసెల్ ప్రతినిధి గర్భాపు ఉదయభాను, కౌన్సిలర్లు బిడే గౌరునాయుడు, కోల మధుసూధనరావు, అరకు తెలుగు యువత ఉపాధ్యక్షులు జాగాన రవిశంకర్, మాజీ ఎంపీపీ అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట్ నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుల్ను జి రవికుమార్, మండల పట్టణ మాజీ పార్టీ అధ్యక్షులు గొంగడ రామ్మూర్తి కోలా వెంకట్రావు సీతానగరం మండల అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, 17 వార్డ్ కౌన్సిలర్ తాతపూడి వెంకటరమణమూర్తి మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పాలకొండ రాజశేఖర్ వెంకంపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జాగాన ధనంజీ రావు టిడిపి నాయకులు రమణ కార్యకర్తల్ను అభిమానులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్, పార్వతీపురం ట్రాఫిక్ హెల్ప్ డెస్క్ వద్ద పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐలు పాపయ్య, సూర్యారావు, ఎఎస్ఐ రాజారావు, కానిస్టేబుళ్లు - విశాలాంధ్ర-బెలగాం

జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి, మంత్రులు

విశాలాంధ్ర-బెలగాం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 14వ తేదీ బుధవారం విశాఖపట్నంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, విశాఖపట్నం జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం కొత్తవలస విజయరామరాజు కాలనీ నివాసి రెడ్డి శంకర్రావు, పద్మల కుమారుడు కవిరాయిని స్కూల్లో ఒకటవ తరగతి చదువుతున్న రెడ్డి రితిక్ విశాఖపట్నం ఉడా చిల్డ్రన్ థియేటర్లో జరిగిన సభలో కళాకారుల గురించి వారి ప్రతిభ గురించి ఇంగ్లీషులో మాట్లాడుతూ తెలుగులో మాట్లాడి మంచి పాటతో ముగించి అందరి మనసులో చోటు సంపాదించుకున్నాడు. తోటి కళాకారులు అభినందనలు తెలిపి బొకే అందజేసి రెడ్డి రితిక్ తో సెల్ఫీలు తీసుకున్నారు. మంత్రి ఆర్కేరోజా రెడ్డి రితిక్ ను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. పార్వతీపురంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు ప్రజలు రెడ్డి రితిక్ కు అభినందనలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలుపై ఆరాతీసిన ఆర్డీఓ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని మరిపివలస గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ఎలా చేస్తున్నారు, రవాణా ఎలా జరుగుతుంది, గోనె సంచులు అందజేస్తున్నారా లేదా అనే అంశాలతో పాటు ఇంతవరకు తరలించిన ధాన్యం డబ్బులు ఎంతమంది రైతులకు అందాయని అడిగి తెలుసుకున్నారు. తేమశాతం చూస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ధాన్యంకొనుగోలులో అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా ఉండి రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కొనుగోలు చేస్తూ సకాలంలో మిల్లులకు తరలింపు చేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఓ అవినాష్, సూరమ్మ పేట వి ఏ ఏ ఆమని, రైతులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం ఉదయం జరిగింది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొబ్బిలి మండలం క్రిష్టాపురం గ్రామానికి చెందిన చుక్క క్రిష్ణమూర్తి బక్కుపేట గ్రామంలో తన కూతురు ఇంట్లో ఉన్న భార్యను తీసుకు రావడానికి టివిఎస్ ఎక్స్ ఎల్ బండిపై వెళ్తుండగా మార్గమధ్యంలో కాశీపేట గ్రామం దాటిన తరువాత ఎడమ వైపు ఉన్న పెట్రోల్ బంకు సమీపంలో బొబ్బిలి నుండి పార్వతీపురం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక నుండి ఢీ కొట్టింది. దీనితో క్రిష్ణమూర్తి రోడ్డుపై తుళ్ళిపడ్డాడు. ఈసంఘటనలో క్రిష్ణమూర్తికి తీవ్ర గాయాలయ్యాయి. 108 లో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

కురుపాం లో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కురుపాం మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో తెలుగువారికి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు నుండి ప్రత్యేకమైన గుర్తింపు కోసం ప్రాణ త్యాగం చేసిన కీర్తి శేషులు శ్రీ పొట్ట శ్రీరాములని కొనియాడారు. కార్యక్రమంలో అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి కిమిడి రామరాజు, టిడిపి సీనియర్ నాయకులు కొత్తకోట విశ్వనాథ్ , సింహాచలం, రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మన్యంలో సమస్యలు పరిష్కరించండి : ఏపీ గిరిజన సమాఖ్య

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలో ఉన్న సవర, కాపు సవర, గదబ తదితర గిరిజనలు నివసిస్తున్న గ్రామాలు ప్రత్యేక గిరిజన గ్రామ పంచాయతీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలిపారు. 600 మంది గిరిజనులు ఓటర్లుగా కలిగి ఉన్న గిరిజన గ్రామాలను గుర్తించి ఎస్టీ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అన్నారు. మాల గోవిందాపురం గ్రామాన్ని ఎస్టీ పంచాయితీ గ గుర్తించాలని తెలిపారు. గిరిజన గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు త్రాగు నీరు, విద్య, వైద్యం, రహదారులు, ఉపాధి సౌకర్యాలతో పాటు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సద్వినియోగపరచాలని తెలిపారు, అదేవిధంగా గిరిజన సహకార సంస్థ ద్వారా అటవి ఉత్పత్తులు చింతపండు, కొండచిపుర్లు, వుసిరి, ధాన్యం, జీడి,మావిడి పంటలను కొనుగోలు చేసి గిరిజనలను ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సవర గంగాధర్, సువర్ణమ్మ, హరికృష్ణ, కేశవ, అధ్యక్షులు సవర ఇంగిలాకు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ను తనిఖీచేసిన జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి సురేష్

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి మండలంలో బుదవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి అర్. సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్థ వార్షిక పరీక్షలు మరియు నాడు-నేడు పనులపై సమీక్ష నిర్వహించారు.ఇందులో స్థానిక ప్రిన్సిపాల్ వి. శంకర రావు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ప్రజా ప్రతినిధుల శిక్షణ

విశాలాంధ్ర-వేపాడ: గ్రామ పంచాయతీల ప్రణాళికలను అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించుకోవాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు (సతీష్) అన్నారు . మండల పరిషత్ సమావేశ భవనంలో సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ అధికారులతో బుధవారం 2వ.రోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ వనరులు సమీకరణను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు . ఎంపీడీవో సాయి కూర్మనాద్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు సలహాలు మేరకు పంచాయతీల పరిణాళికలను తయారు చేసుకోవాలి అన్నారు ఎందుకు సంబంధించి శిక్షణ కార్యక్రమంలో వివరిస్తున్న సూచనలు సలహాలను పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సూర్యనారాయణ ,పంచాయతీరాజ్ ఇంజనీరు ఆలీ, పలు శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది గ్రామ కార్యదర్శిలు , పాల్గొన్నారు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నెల్లిమర్ల నగరపంచాయతీ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ అన్నారు. నగరపంచాయతీలోని వార్డుల్లో గురువారం ఆయన పర్యటించారు. తడిపొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. అనంతరం క్లాప్ వారోత్సవాలలో భాగంగా ఆదిత్య విద్యాలయం, విశ్వంబర పాఠశాల విద్యార్థులకు చెత్త నుంచి సంపాదన, హెూం కంపోస్టింగ్, తడి,పొడి,హానికర చెత్తలపై అవగాహనకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ త్రినాధ్ నాడు-నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాం జెడ్పీ హెచ్ స్కూల్ ను గురువారం ఎంఈ ఓ జే. త్రినాథ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాడు నేడు పనులు ఫేజ్ 2 యొక్క వర్క్ ను పరిశీలించారు. స్లాబ్ రేయిన్ఫర్శిమెంటి పనులను తనిఖీ చేసి 3 రోజులలో స్లాబ్ యొక్క పనులను పూర్తి చెయ్యాలని బిల్లులను తద్వారా అప్లోడ్ చేస్తామని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ శ్రీరామ మూర్తి,హెచ్ ఎం అర్.పాపారావు, మేస్త్రి రామారావు పాల్గొన్నారు.

సీఎం వైయస్ జగన్ ను కలిసిన డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు కలిశారు. బుధవారం జిల్లా లోని నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే బద్దు కొండ అప్పలనాయుడు కుమారుని వివాహానికి హాజరైన సీఎం జగన్మోహన్ రెడ్డిని కలువగా ఇటీవల ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలిసికున్న సీఎం డీసీసీబీ చైర్మన్ చినరాము నాయుడుని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య పరిస్థితి పై సీఎం జగన్ కు చినరామనాయుడు వివరించగా మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారని తెలిపారు.

ఉత్సాహంగా దశిగి పేర్రాజు శతజయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: పట్టణంలోని కొత్తగ్రహారం రోటరి డిఎన్ఆర్ ఆర్ట్స్ స్కూల్ లోరోటరి దశిగిపేర్రాజు మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో దశిగి పేర్రాజు శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ వ్యవస్థాపకుడు ,డాక్టర్ డి.వి.శ్రీకాంత్ తెలిపారు. గురువారం రోటరికమ్యునిటీహాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23న తన తండ్రి జయంతిని పురస్కరించుకుని రోటరిక్లబ్ ఆధ్వర్యంలో దశి గికుటుంబ సభ్యులతో కార్యక్ర మం జరుగుతుందన్నారు. సాంప్రదాయ సంగీతం వలన మానసిక ఆనందం ,మంచినడవడిక కలుగుతాయని భావించిన తనతండ్రి పేర్రాజు ఆశయాల కనుగుణంగా మ్యూజిక్అకాడమి ప్రారంభించినట్లు తెలిపారు. సంస్థ ప్రెసిడెంట్ వుసిరికలచంద్రశేఖర్ మాట్లాడుతూ గతరెండునెలలక్రితం ప్రారంభించిన అకాడమీలో అన్ని వయసులవారు చేరుతూ శిక్షణలు పొందుతున్నారని అన్నారు. ఉత్సవాలలోభాగంగా ఆరోజు సాయంత్రం 6గంటలకు రోటరి డిఎన్ ఆర్ ఆర్ట్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంగీతప్రదర్శనలు ఉంటాయని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడకు చెందిన కేంద్ర సంగీత, నాటక అకాడమీ పురస్కారగ్రహీత, ప్రముఖసంగీత విద్వాంసులు మల్లాదిసూరిబాబు గాత్ర సంగీత కచేరి జరుగుతుందని తెలిపారు. సంగీతాభిమానులు అందరూ ఉత్సవాలకు విచ్చేసి జయప్రదంచేయాలని అన్నారు. సమావేశంలో కార్యదర్శి బిహెచ్. సూర్యలక్ష్మీ, కోశాధికారి జి.వీరభద్రరావు, మేఘరాజ్ రాతీ పాల్గొన్నారు.

సోంపురంలో శ్రీ వీరాంజనేయ స్వామి 5వ వార్షికోత్సవం

భారీగా అన్న సమారాధన



విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి 5వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించ నున్నారు. ఈ సందర్భంగా శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్న సమారా ధనకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాలైన అరిగిపాలెం,జాకేరు, జగ్గయ్యపేట, తోటకల్లాలు, గవర పాలెం, గుడివాడ, నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అన్న సమాధాన కార్యక్రమాన్ని హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

వేగంగా జరుగుతున్న చెల్లింపులు

- వరి కుప్పలను త్వరగా నూర్పులు చేసుకోవాలి

- కలెక్టర్ సూర్యకుమారి

కళ్లాల్లో ధాన్యం పరిశీలిస్తున్న వ్యవసాయశాఖాధికారులు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు ముమ్మరంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. ధాన్యానికి మద్దతు ధర గత ఏడాది కంటే ఈ ఏడాది 100 రూపాయలు పెరగడమే కాకుండా అదనంగా రైతన్నకు ప్రభుత్వం అనేక ఆర్థిక వెసలుబాటులను కల్పిస్తుండడం వలన రైతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని కలెక్టర్ తెలిపారు. చెల్లింపులను 21 రోజుల్లోనే అందించడం, రవాణా, గన్నీ సంచులకు, లేబర్ కు అయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించడం తో రైతులు ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద శాంపిల్ సేకరణకు అవసరమగు సామగ్రిని , సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . అంతే కాకుండా ధాన్యం సేకరణ కు అనుసరిస్తున్న ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఆర్.బి.కే లో ప్రదర్శించి రైతులకు అవగాహన కలించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది ఇంతవరకు 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అందుకు గాను 6 కోట్ల రూపాయలను వారి ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోళ్లకు సంబంధించిన చెల్లింపులను 10 రోజుల నుండి 21 రోజుల్లో రైతుకు అందజేయడం జరుగుతోందన్నారు. రైతులు కోసి కుప్పలుగా వేసిన వరి చేను ను త్వరగా నూర్పులు చేసి ఆర్.బి.కే లకు తరలించాలని ప్రకటన ద్వారా కోరారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది కొనుగోళ్ళు, చెల్లింపులు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. రైతులకు ఫిర్యాదుల కోసం జిల్లా స్థాయి లో కంట్రోల్ రూమ్ ను, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేయడం జరుగుతోందని, అందుకు తగు యంత్రాంగాన్ని నియమించడం జరిగిందని స్పష్టం చేసారు. ఇప్పటి వరకు 383 ఆర్.బి.కే ల ద్వారా 4266 మంది రైతులకు 2208 కూపన్ లను ఉత్పత్తి చేసి 11 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం

దాత బోను సింహాద్రి నాయుడు (బోనుబాబు)కి యాదవ సంఘం కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామంలో నిర్మించిన శ్రీకృష్ణ ఆలయంనకు గ్రామానికి చెందిన వైఎస్సార్ పార్టీ నాయకుడు బోను సింహాద్రి నాయుడు (బోను బాబు)1.లక్ష రూపాయలు విరాళంగా అందించారు. గ్రామానికి చెందిన యాదవ సంఘం, యువకుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీకృష్ణ ఆలయం అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్పందించిన ఆయన ఆలయమునకు గ్రిల్స్ వేయించేందుకు తమ వంతుగా 1.లక్ష రూపాయలు అందించారు. యాదవ సంఘం మరియు యువకులు 1లక్ష రూపాయలు అందించి తమ ఉదారతను చాటుకున్న బోను సింహాద్రి నాయుడు (బోను బాబు)కి కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతుల చేంతకు ధాన్యం కొనుగోలు కేంద్రం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: వ్యవసాయ రైతులు ఆరుగాలాలు పాటు కష్టించి పండించిన ధాన్యం మద్దతు ధరకు అమ్మ కొనేందుకు వీలుగా రైతులొచ్చేంతకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బాణాది గ్రామ సచివాలయంలో రైతు భరోసా కేంద్రంలో కరిఫ్ సీజన్ 2022-23 సం" సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతు తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని.ఎటువంటి మోసాలకు తావులేకుండా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దోగ్గ సత్యవంతుడు(సతీన్) జడ్పీటీసీ శానాపతి అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వర రావు, సర్పంచ్ కర్రీ యశోద, ఎంపీటీసీ గొంప తులసి కొత్తవలస మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు. కె ఆర్ పేట సర్పంచ్ చెలుబోని బాలబాబు నాయకులు బొద్దు శ్రీనివాస్, ఈర్లే నాగభూషణం, గళ్ళ రామచంద్రుడు మాస్టారు, కేదారి బుల్లిబాబు దొరబాబు తహసీల్దార్ ఎస్ కృష్ణంరాజు, వ్యవసా యాధికారి బి.యశ్వంతరావు,సి ఎస్డిటి, బి. రామకృష్ణ ,రైతులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో ప్రజలు ఇక్కట్లు: కడగల

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైసిపి పాలనలో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని నెల్లిమర్ల మండల టిడిపి అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ అన్నారు. నెల్లిమర్ల మండలం సతి వాడలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు పెరిగి పేదలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేశారని చెప్పారు. సంక్షేమ పథకాల్లో కోత విధిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, నాయకులు గేదెల రాజారావు, పోతల రాజప్పన్న, లెంక అప్పలనాయుడు, పతివాడ అప్పలనాయుడు, గురాన చక్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకి అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- లోకసత్తా పార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణిస్తున్న వయోవృద్ధులకి ఇచ్చే రాయితీలు పునరుద్ధరించే పరిస్థితి లేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం అన్యాయమని, ఈ ప్రకటనను లోక్ సత్తా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు లోక్ సత్తాపార్టీ జిల్లా కార్యదర్శి కాంద్రేగుల ప్రసాద్ అన్నారు. భవాని నగర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రైల్వే శాఖ నెమ్మది నెమ్మదిగా సేవా రంగం నుండి వ్యాపార రంగంగా మారిపోయిందని, దేశంలోని చాలా చోట్ల చచ్చు, పుచ్చు బోగీల్లో కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ప్రయానిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధులు రాయితీల కోసం మహారాష్ట్రకి చెందిన స్వతంత్ర ఎంపీ నవనీత రాణా బుధవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకి రైల్వే మంత్రి ఇచ్చిన సమాధానం తమకి తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. దేశం అభివృద్ధి రంగంలో ప్రయాణిస్తుందని చెప్పే ప్రధానమంత్రి నరేంద్రమోదీ వయోవృద్ధులకి రైల్వే శాఖ చేస్తున్న అన్యాయంపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. వందే భారత్ రైళ్ల కోసం గొప్పలు చెప్పే కేంద్రంలోని మంత్రులు.. వృద్ధాప్యంలో పుణ్యక్షేత్రాలు, పర్యటన చేసే వయోవృద్ధులని పట్టించుకోకుండా ఉన్న రాయితీలు రద్దు చెయ్యడం మంచిది కాదని మండిపడ్డారు. ఈ సమావేశంలో నాయకులు పల్లా ముహనరావు పాల్గొన్నారు.

త్రోబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ధర్మవరం విద్యార్థులు



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్కూల్ గేమ్స్ త్రోబాల్ అండర్-17 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు గురు వారం తెలిపారు. ఈ క్రీడాకారులు ఈనెల 17 నుండి 19 వతేదీ వరకు వైఎస్సార్ కడప జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని శ్రీరాములు చెప్పారు. ఎంపికైన క్రీడాకారులను ప్రదానోపాధ్యాయిని బి.లక్ష్మి, ఉపాధ్యాయుడు రహీమ్ షేక్ లాల్, అభినందించి, రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

రైతులు పండించిన ప్రతి గింజ వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇందుకూరి రామరాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రైతులు పండించిన ప్రతి వరి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కృష్ణ మహంతిపురం ప్రాథమిక సహకార పరపతి సంఘ చైర్మన్ ఇందుకూరి రామరాజు (బుల్లిబాబు) అన్నారు. ఎస్.కోట మండలం, భర్తాపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ సండి సోమేశ్వరరావు ఏవో రవీంద్రతో కలిసి పీఏసీఎస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యానికి కల్పించిన కనీస మద్దతు ధర పొందాలని, రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం ఈ సంవత్సరం నూతనంగా కల్పిస్తున్న కూలీ ఖర్చులు, రవాణా ఖర్చులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతుల ఖాతాల్లో 21 రోజుల్లో నేరుగా ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కృష్ణమహంతిపురం సంఘ పరిధిలో భర్తాపురం, ఎస్టీ కాలనీ, పెదఖండేపల్లి, ముషిడివల్లి, మూలబొద్దవర, దారపర్తి, సంతగయిరమ్మపేట, ధర్మవరం, పోతనాపల్లి, గోపాలపల్లి, మామిడిపల్లి, కొట్టాం గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బోదల దేముడు, ఒంటి అప్పారావు, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ల వెంకటరమణ, గ్రామాల పెద్దలు డి.సన్యాసి దేముడు, వి.సత్యారావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులపై శిక్షణ

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ వెలుగు కార్యాలయంలో నిర్వహించబడుతున్న గ్రామ పంచాయతీ అబివృద్ధి ప్రణాళికలు (జి.పి.డి.పి.) నాల్గవరోజు శిక్షణలో పాల్గొన్న ఎంపీడీఓ ఎన్.రామకృష్ణ. ఈ సందర్భంగా గురువారం సచివాలయ సిబ్బంది నిర్వ హించవలసిన విధులను, కార్యకలాపముల మీద శిక్షణ ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ సమీకృత అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టాలని, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఏ.ఎన్.ఎం. సామ్ &మామ్, తక్కువ బరువు గల పిల్లల యొక్క పూర్తి సమాచారము ఉంచుకోవాలని, వెల్ఫేర్ అసిస్టెంట్లు అందరూ వెల్ఫేర్ స్కీముల యొక్క రిజిస్టర్లు, స్కూల్ పిల్లలు డ్రాప్ అవుట్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని, పథకముల యొక్క అర్హులు, అనర్హుల జాబితా సిద్ధంగా ఉంచుకోవాలని, సచివాలయం ఉన్న ప్రతీ విభాగానికి (బయోమెట్రిక్ హాజరు, పోస్టర్ల నిర్వహణ, ఈ -సర్వీసులు, రికార్డుల నిర్వహణ) సంరక్షణ భాధ్యతలు ఉండాలని, విధులలో ఉన్న ప్రతీ సచివాలయ సిబ్బంది యూనిఫారం తప్పక ధరించాలని, విధులపై వెళ్లిన సమయంలో మూవ్మెంట్ రిజిస్టర్లో ఏ పనిమీద ఎక్కడి వెళ్తున్నారు తిరిగి వచ్చిన సమయం నమోదు చేయాలని, అగ్రికల్చర్, పశుసంవర్ధక అసిస్టెంట్లు రైతుభరోసా కేంద్రములలో విధులను నిర్వహించాలని, భవనాలు, రోడ్లు, కాలువలు లాంటి అభివృద్ధి పథకములు యొక్క పూర్తి సమాచారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కలిగి ఉండాలని, భూ సంరక్షణలో సర్వేయర్లు భాగస్వాములుగా పనిచేయాలని తెలియజేసారు.

అవినీతిరహిత పరిపాలన అందిస్తున్న జగన్ సర్కార్‌కు చేయూతనందించండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : మూడేళ్ల పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాలు సంక్షేమ పథకాలు ప్రతి హామీని నెరవేరుస్తూ సచివాలయ వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పరిపాలన అందిస్తున్నారని రానున్న ఎన్నికల్లో మరల్లా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి చేయూతనందించాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పిలుపునిచ్చారు.గురువారం పట్టణం 10వ సచివాలయం 19వ వార్డు అగ్రహారం వీధి, దాసర వీధి, లో వార్డు కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంబంగి, మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే శంబంగి సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు లు ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమంకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కొక్క కుటుంబానికి ఏ సంక్షేమ పథకాలు ద్వారా ఎంతెంత లబ్ధి చేకూరిందో ఎమ్మెల్యే శంబంగి లబ్ధిదారులకు వివరించారు. ఈ పథకాలను ఎవరు నీకు అందిస్తున్నారని లబ్ధిదారులను ప్రశ్నించగా ముఖ్యమంత్రి జగనన్న ప్రభుత్వం అందిస్తుందని లబ్ధిదారులు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి కి ముందుగా వార్డు కౌన్సిలర్, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారా లేదా సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా తదితర అంశాలపై ఆరా తీశారు.సంక్షేమ పథకాలపై మహిళలు పేదలు అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ తన సొంత కుటుంబంలా చూసుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో అండగా ఉండాలని కోరారు.ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించడం సంతోషకరమని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, వైస్ చైర్మన్లు గోలగాన రమాదేవి,చెలికాని మురళీకృష్ణ,బుడా ప్రతినిది ఇంటి గోపాలరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కో-ఆప్షన్ సభ్యులు, పట్టణ వైసీపీ నాయకులు,ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు ప్రజా సేవకులు

- రామోజీరావు తప్పుడు రాతలు మానుకోవాలి

విశాలాంధ్ర-గరివిడి: ఈనాడు దిన పత్రికలో వాలంటీర్లు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వేగులు అంటూ తప్పుడు వాక్యలు చేస్తూ వాలంటీర్లు మనోభావాలు దెబ్బతినేలా రామోజీ రావు వ్యాక్యలు చెయ్యడం జరిగింది. వాలంటీర్లు వేగులు కాదు ప్రజాసేవకులు,,,,,అంటూ తెలియజేస్తున్నాము. ముఖ్యమంత్రి, వైస్ జగన్మోహనరెడ్డి పార్టీలకు అతీతంగా,,, ఎక్కడ అవినీతికి తావు లేకుండా అర్హుడైన ప్రతి లబ్ది దారుణికి ప్రతి పథకం చేరేలా చెయ్యాలి అనే సంకల్పంతో వాలంటీర్లను నియమించడం జరిగింది. ఆయన సంకల్పం నెరవేరేలా ప్రతి వాలంటీర్ సేవలు నిర్వర్తిస్తున్నారు. అందుకు వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సహకరించి ప్రతి లబ్ధిదారునికి పథకాలు చేరవేరేలా ప్రోత్సాహిస్తున్నారు. అంతేకానీ ఏ ఒక్కరిని నష్టపోనివ్వడం లేదు. అందుకని వాలంటీర్లపై ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని మా ఈ ర్యాలీ సందేహం అని రాష్ట్ర గ్రామ, వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షులు పిల్లా సుధాకర్, గరివిడి మండల అసోసియేషన్ అధ్యక్షురాలు మండల భారతి మండలంలోని పెద్దఎత్తున వాలంటీర్లు పాల్గొంటూ గరివిడి పట్టణమ్ లో ర్యాలీ నిర్వహించారు.

శ్రీ సుబ్రహ్మణ్య స్వామి హుండీ ఆదాయం రూ.77,991

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : పట్టణంలోని గూడ్స్ షెడ్ ప్రాంతంలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు.. ఆదాయం 77, 991 ఆదాయం వచ్చిందని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆర్. శంకర్ రెడ్డి తెలిపారు.ఈమేరకు గురువారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయ నిర్వహించే హుండీ లెక్కింపు కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన లెక్కింపు కార్యక్రమం లో ఈ 77వేల 9 వందల 91రూపాయలు లభించిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ శంకర్ రెడ్డి, ఈఓ శ్రీనివాస్, అర్చకులు సోమశేకర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, ఎండోమెంట్ సిబ్బంది పాలుగొన్నారు.

పింఛన్ల తనిఖీలలో అభ్యంతరాలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలో ఉపాధి హామీ పథకం ఆర్థిక ఏడాది సామాజిక తనిఖీలో భాగంగా ఆడిట్ సభ్యులు పరిశీలన జరుపుతున్నారు. అందులో భాగంగా జామిలో పింఛన్ల తనిఖీలలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆడిట్ సభ్యులు తనిఖీ సమయంలో పింఛన్ ఏవిభాగానికి చెందినది అనేది తగిన ఆదారాలను సేకరిస్తున్నారు. ఈనేపధ్యంలో జామిలో చేనేత కార్మికులుగా అనేకమంది పింఛన్‌లు పొందుతున్నారు. వారిలో కొంద మంతి చేనేత సొసైటీకి సంభందించిన గుర్తింపుకార్డులను చూపిస్తున్నారు. మిగిలిన చాలామంది గుర్తింపు కార్డులు లేవని చెబుతున్నారు. పోనీ చేనేత కార్మికులుగా ఆదారాలను చూపించేందుకు పనిచేసే ప్రాంతాలు కూడా లేకపోవడంతో చేనేత కార్మికులకు ఏవిదంగా పింఛన్‌లు మంజూరు చేసారో ఆడిట్ సభ్యులకు అనుమానాలు నెలకొన్నాయి. ఇక డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు తప్పని సరిగా ఉండాలనే నిబందన ఉందని తెలిసింది. కానీ చాలామంది వద్ద ఐడి కార్డులు లేకపోవడంతో వారి పింఛన్లు ఏవిదంగా గుర్తించాలనే ఆలోచనలో పద్దారు. మొత్తానికి జామిలో పింఛన్లలో ఆడిట్ సభ్యులు కొంత కష్టా పడాల్సి వస్తోందని స్థానికులు అంటున్నారు.

పెదమానాపురం సచివాలయాన్ని ఎంపీపీ సందర్శన



విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామ సచివాలయాన్ని గురువారము ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు సందర్శించారు. ముందుగా సచివాల సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పల్ నాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, సర్పంచ్ గోటివాడ దాసు,సర్పంచ్ లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను విజయవంతం చేస్తున్న అందరికీ అభినందనలు

విశాలాంధ్ర-విజయ నగరంటౌన్ : జగనన్న ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను విజయ వంతం చేయడానికి సహకరిస్తున్న వారందరికీ అభినందనలు తెలుపుతున్నామని సీనియర్ వైసీపీ నాయకులు జగనన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల నిర్వాహకులు అవనాపు అన్నారు గురువారం పోటీల్లో గెలుపొందిన విజేతలకు మాన్ అఫ్ ది మ్యాచ్ అవార్డులు సాధించిన క్రీడాకారులకు ఆయన మెమొంటోలు అందజేశారు ఈ సందర్బంగా మాట్లాడుతూ గురువారం రెండో రౌండ్ మ్యాచులు ప్రారంభమయ్యాయని రేపటితో ముగుస్తాయన్నారు. అనంతరం క్వార్టర్ ఫైనల్స్ సెమీఫైనల్స్ జరుగుతాయని 20వ తేదీన ఫైనల్స్ నిర్వహిస్తామన్నారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటను కొనసాగిస్తూ అద్భుతమైన సహకారం అందిస్తున్నారన్నారు క్రికెట్ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు సహకారం మరువలేని కొనియాడారు.క్రీడాకారులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా నగరంలోని క్రికెట్ క్రీడాకారులకు పోటీలను ఏర్పాటు చేసి మంచి అవకాశం అవనాపు విక్రమ్ దంపతులు కల్పించారని ప్రశంసించారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం కోర్టు బార్ అసోసియేషన్ హాలులో న్యాయమూర్తి బి కనక లక్ష్మి ఆదేశాల మేరకు గురువారం ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు జరిగాయి. న్యాయవాద సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస నాయుడు, పి శ్రీను పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వ్యక్తులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఎంతో త్యాగం చేశారని ఎవరు చేయలేనంత 58 రోజులు నిరాహార దీక్ష చేశారని, అన్ని కులముల వారిని దేవాలయాలకు అర్హులే అని తన మెడలో ప్లకార్డులు వేసుకొని కాళ్లకు చెప్పులు లేకుండా తిరిగారని న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు రాపాక సాయి సురేష్, వాసు, జి సూర్యనారాయణ, శేఖర్, జగదీష్, ఆదినారాయణ, హరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

బాడంగిలో వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు ఆధ్వర్యంలో ఉక్కుమనిషి, భారతదేశాన్ని ఏకం చేసిన వల్లభాయ్ పటేల్ మరియు అమరజీవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధకుడు పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించి వారు దేశానికి చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరరావు,త్రినాథ్, రమేష్,చిన్నారావు, లైబ్రేరియన్ దుర్గాప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

గరివిడిలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి

గరివిడి: అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 70వ వర్ధంతి సందర్భంగా స్థానిక రైల్వే గేటు వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా సంఘం ఉపాధ్యక్షులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలు తెలియజేశారు.ఆయన త్యాగం వాలననే భాషా ప్రయుక్త రాష్ట్రాలు మనకు నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినదని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యడ్ల సూర్యరావు, గరివిడి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యస్. వెంకటరాజు ఉపాధ్యక్షులు జగన్నాధ రావు, కార్యవర్గ సభ్యులు అమర వాసుదేవరావు,పి. సూర్యరావు స్థానిక ఆర్యవైశ్యులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

పార్వతీపురం రూరల్: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు గురువారం గరుగుబిల్లి శాఖ గ్రంథాలయంలో శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు గరుగుబిల్లి శాఖ గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాల నిర్వాహకులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్ర సాధన కు ఎంతో కృషి చేసి అమరజీవై ఆయన రాష్ట్రాన్ని సాధించి పెట్టారన్నారు.

పోలవరం కాలువ నిర్మాణానికి భూములు ఇచ్చేది లేదు

భూ సేకరణకు సహకరించేది లేదు

అధికారులకు తేల్చి చెప్పిన రైతులు

విశాలాంధ్ర-వేపాడ : పోలవరం ఎడమ కాలువ నిర్మాణం కోసం భూములు ఇచ్చేది లేదని రైతులు ఖరాకండిగా తేల్చి చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణం సంబంధించి భూసేకరణ నిమిత్తం బుధవారం ఆతవ, విజయనగరం జిల్లా వేపాడ మండలం ఏం సింగవరం గ్రామాలలో భూ సేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ బి. సుదర్శన్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో వందలాది మంది రైతులు పాల్గొని భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. పోలవరం ఎడమ కాలువ భూ బాధితుల పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ ముందుగా మాట్లాడుతూ కాలు వలన ప్రయోజనం పొందే రైతుల కోసం చెప్పడం మంచిదే గాని,సర్వం కోల్పోతున్న రైతుల కళ్ళల్లో ఆనందం లేకుండా , రైతును కూలీలుగా మార్చిన నేపథ్యంలో పోతున్న భూములకు బదులుగా రైతులకు అంతే మొత్తంలో భూమిచ్చి ఆదుకోవాలని లేనిపక్షంలో బయట మార్కెట్లో ఉన్న ధరలతో సరిపోల్చి వేరే ప్రాంతంలో భూమి ఎకరాకు బదులు ఎకరా కొనుక్కునే విధంగా పరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని కోరారు, అంతవరకు భూములు ఇచ్చేది లేదని భూసేకరణ కోసం ఎంజాయ్ మెంట్ సర్వే చెయ్యి నియమని రైతులు అధికారులకు , కరాకండిగా తేల్చి చెప్పారు. .రైతులందరూ మూకమ్మడిగా అధికారులను ప్రశ్నించడంతో అధికారులు పైఅధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేపాడ తహసీల్దార్ కృష్ణంరాజు, డి.ఈ. సుప్రజా, ఆతవ, బానాది సర్పంచ్ గొంప వేమన రాము , కర్రీ యశోద , బానాది ఎంపిటిసి గొంప తులసి, రామచంద్రుడు మాస్టారుతో పాటు రైతులు పాల్గొన్నారు.

అంటిపేటలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని అంటిపేట సచివాలయ పరిధిలోని అంటిపేట గ్రామంలో గురువారం గడప-గడపకు మనప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా నిర్వహించారు. అంటిపేటలో ఎమ్మెల్యేకు స్థానిక సర్పంచ్ సిరికి మహేష్, ఎంపిటిసి శనపతి నిర్మల, శనపతి తిరుపతిరావు, ఉపసర్పంచ్ వాకాద తిరుపతిరావు, మాజీ జడ్పీటీసీ అంబటి కృష్ణంనాయుడు, దానబాబుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,సచివాలయంఉద్యోగులు, వాలంటీర్లు ఘనస్వాగతం పలికారు.అందరితోకలిసి ఎమ్మెల్యే గ్రామంలో ప్రతీగడపకువెళ్లి ప్రజలను కలుసుకుని యోగ క్షేమాలు తెలుసుకొని ప్రభుత్వం వారికి అందచేసిన సహాయాన్ని వివరిస్తూ ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా గెలిపించాలని, ఆయనతోపాటు తనకు ఆశీర్వాదంలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతోపాటు ఎంపీపీ రవనమ్మ, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండలపార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, బలగ శ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, టి వెంకట అప్పలనాయుడు, ఆర్వీ పార్థసారథి,ఎన్ రామకృష్ణ,రత్నాకర్, ఎంపీటీసీలు ఎస్ కిరణ్ కుమార్, రమణ,బుజ్జి, సర్పంచులు ధనుంజయనాయుడు, అన్నంనాయుడు, అల్లుతిరుపతినాయుడు, అధికారి నారాయణరావు, బలగ శ్రీనివాసరావు, గొట్టాపుఅప్పారావు, తెంటు రామారావు, బి తిరుపతిరావు, రాధాకృష్ణ, బి శ్రీహరి, యాళ్ళ వెంకటనాయుడు, బొంగు భాస్కరరావు, పి తిరుపతిరావు, శ్రీనివాసరావు, చింతాడ కృష్ణ, ఉమామహేశ్వరరావు, వైసీపీ నాయకులు సింహాచలం,నాగరత్నం, బి సత్యన్నారాయణ, శివున్నాయుడు, రాధాకృష్ణ, జగన్నాథం, బలరాం, సురేష్, నాయుడు, మండలఅధికారులు, సెక్రటరీ శశిభూషణరావు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనకు అమరజీవైన పొట్టి శ్రీరాములు

మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములని మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ , మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ జగదీష్ మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు మాట్లాడుతూ ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అని అన్నారు మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించారని. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేగిందని ఆంధ్ర కాంగ్రెసు కమిటీ మాత్రం దీక్షను సమర్ధించలేదు. ప్రజలు మాత్రం శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు జరిపారు. ప్రభుత్వం మాత్రం రాష్ట్రం ఏర్పాటు దిశగా విస్పష్ట ప్రకటన చెయ్యలేదు పొట్టి శ్రీరాములు 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. తర్వాత మళ్ళీ 1941-1942 సంవత్సరాల్లో సత్యాగ్రహాలు, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారన్నారు "సబర్మతి ఆశ్రమంలో శ్రీరాములు సేవ చరిత్రాత్మకమైనది. ప్రేమ, వినయం, సేవ, నిస్వార్థత లు మూర్తీభవించిన స్వరూపమే శ్రీరాములు అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు జి రవికుమార్ డి మోహన్ రావు, కే తిరుపతిరావు కౌన్సిలర్ బడే గౌర్నాయుడు మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు అరకు పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షులు జాగాన రవిశంకర్ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పాలకొండ రాజశేఖర్ సీతానగరం మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ 16 వార్డు టిడిపి నాయకులు బంకుపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన టిట్కో రాష్ట్ర చైర్మన్ ప్రసన్న కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ను విజయనగరం జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేస్తూ అడ్వాన్స్ హ్యాపీ బర్త్ డే తెలియజేశారు. రాష్ట్రంలో వాచే వారం రోజుల్లో గుంటూరు అమలాపురం రామచంద్ర పురం శ్రీకాకుళం నంద్యాల పొన్నూరు పట్టణాలలో సుమారుగా 20000 గృహాలను లబ్ధిదారులు కు అందజేస్తున్నామని తెలపడమైనది. దానికి స్పందనగా ముఖ్యమంత్రి గ్రేట్ అని తెలియజేస్తూ శాలువా తో అభినందనలు తెలియజేసారు. ముఖ్యమంత్రి కి ప్రసన్న కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

రైతులకు రూ.8.6కోట్లు చెల్లింపు : జేసీ ఆనంద్

విశాలాంధ్ర -పార్వతీపురం/ పార్వతీపురం టౌన్: జిల్లాలో ధాన్యం కొనుగోలు నగదు చెల్లింపులు ప్రారంభం అయ్యాయని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా చేయుటకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకు పరికరాలు అందించామని చెప్పారు. జిల్లాలో రూ.27.15 కోట్ల విలువ గల 13310.64 మెట్రిక్ టన్నుల ధాన్యంను 2,344 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు రూ.8.69 కోట్లను 844 మంది రైతులకు చెల్లింపు చేశామని ఆయన అన్నారు. మిగిలిన మొత్తాన్ని చెల్లించు ప్రక్రియలో ఉందని ఆయన పేర్కొన్నారు.

రైతుల్లో ఆనందం..

ధాన్యం కొనుగోలు నగదును సకాలంలో జమ కావడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించానని ఇందుకు సంబంధించిన మొత్తం ఖాతాలో జమ అయిందని పలువురు రైతులు చెప్పారు.సేకరించిన ధాన్యంను గిడ్డంగులలో నిల్వకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బలిజిపేట వేర్ హౌస్ గోడౌన్ లలో ఐదు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వకు ఎఫ్ సి ఎ అనుమతి ఇచ్చారన్నారు. జిల్లా నుంచి దశల వారీగా 50వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఎఫ్ సి ఏ కి ఇవ్వడానికి అనుమతించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ దేవుల నాయక్, డి ఎస్ ఓ కె.వి.ఎల్.ఎన్.మూర్తి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు కొత్తకోట రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఉదయ భాను, పలువురు రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు, పాల్గొన్నారు.

ఎం ఆర్ నగరంలో లో సిసి రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఎమ్మెల్యే అలజంగి జోగారావు సహకారంతో ఎం ఆర్ నగరం గ్రామంలో నెయ్యల వీధి వెనుక సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. గ్రామ సర్పంచ్ వంగపండు లక్ష్మి , ఉప సర్పంచ్ వంగపండు త్రినాథ నాయుడు పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి, ఉపసర్పంచ్ త్రినాథ్ నాయుడు మాట్లాడుతూ, ఇటీవల గ్రామంలోని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీ వరకు నెయ్యిలు వీధి వెనుక భాగం రోడ్డుతో పాటు చేపల మార్కెట్ ని కూడా నిర్మాణం చేపట్టడంతో కాకుండా చెరువులు చేపలు పెంపకానికి చెరువులో నీరు ఉండే విధంగా మోటార్ను కూడా వేసేందుకు హామీ ఇచ్చారని అన్నారు దీంట్లో భాగంగా ఈ పనులన్నీ గ్రామ అభివృద్ధి కోసం చేపడం జరుగుతుందని తెలిపారు గ్రామాభివృద్ధి కోసం రోడ్డు నిర్మాణాలు చేపడ్డ జరుగుతుందని అదేవిధంగా ఎమ్మెల్యే జోగారావు సూచనల మేరకు గ్రామ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్ను నిర్మాణం నూతనంగా చేపట్టడంతో వీధివసులతోపాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

17న పెన్షనర్స్ నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు అందరూ సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవనం గడపడం వెనుక ధరమ్ స్వరూప్, నకార చేసిన కృషి సాగించిన పోరాటం చిరస్మనీయం మన దేశంలో పెన్షన్ పొందుతున్న పెన్షనర్స్ కు ఆయన పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఉండబట్టే పెన్షన్ నుండి ప్రభుత్వాలు తప్పించుకుందాం అనుకున్నప్పటికీ వీలు కాకుండా ఉంది. అని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి శేషగిరిరావు అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈపీఎఫ్ 1995 పెన్షన్ స్కీమ్ ద్వారా కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు ఇస్తున్నది. ఇది సామాజిక పెన్షన్ కంటే దారుణంగా ఉంది. ఒక కార్మికుడు 35,40 ఏళ్ల సర్వీస్ చేస్తే లక్షల రూపాయలు ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ కి జమవుతుంది అందులో పెన్షన్ కింద వెయ్యి రూపాయలు ఇవ్వడం చాలా అన్యాయమని అన్నారు. కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, కరోనా కాలంలో రద్దు చేసిన రైల్వే సీనియర్ సిటిజన్ రాయితీలు ఇవ్వాలని, మెడికల్ సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఢిల్లీలో అనేకమార్లు ఆందోళన చేసినప్పటికీ మోడీ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా వృద్ధుల పట్ల ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశ సంపదను లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్న ప్రభుత్వం దేశంలో లక్షలాది మంది శ్రమజీవులు సేవలందించిన వాళ్లకి 60 సంవత్సరాలు తరువాత గౌరవప్రదంగా బతికేందుకు 9 వేల రూపాయలు ఇవ్వలేరా అని ప్రశ్నించారు. దీనిపై పెన్షనర్స్ డే సందర్భంగా డిసెంబర్ 17న శనివారం ఉదయం 10 గంటలకు బొబ్బిలి గాంధీ బొమ్మ వద్ద నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

కేజీబీవీ డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు ఎంపీపీ శోభారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : కేజీబీవీ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీపీ మజ్జి శోభ రాణి అన్నారు గురువారం మండలంలో కవిటిభద్ర గ్రామం లొ కేజీబీవీ పాఠశాల ని ఎంపీపీ మజ్జి శోభారాణి, ఎంపిడిఓ అఖిబ్ జావిద్ తో కలిసి పాఠశాల ను ఆమె సందర్శించారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆదేశాలు మేరకు వేస్ట్ వాటర్ డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ఎస్టిమేట్స్ వేయడానికి పాఠశాల ను పరిశీలించి వివరాలను కేజీబీవీ ప్రత్యేక అధికారి జె సంధ్యా రాణి ను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ శోభారాణి మాట్లాడుతూ కేజీబీవీ ఏర్పాటు అయినప్పటినుండి డ్రైనేజీ సమస్య పరిష్కారం కాలేదని దీనివలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి వచ్చిందని ఆయన ఆదేశాల మేరకు సమస్యను పరిష్కారానికి అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు విద్యాభివృద్ధికి ప్రభుత్వంం పెద్దపీట పేస్తుందని విద్యారంగంలోని పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఇప్పటికే నాడు నేడు ద్వారా అభివృద్ధి పనులు ఇంకా ఎక్కడైనా పనులు జరగనియెడల వాటిని గుర్తించి పనులు జరిగే విధంగా చర్యలు చేపడతామని అన్నారు కార్యక్రమంలో కవిటి భద్ర సర్పంచ్ యాంద్రాపు ఉష రాణి ఆత్మ చైర్మన్ యాంద్రాపు తిరుపతి రావు సూర్య ప్రకాష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పీ హిమాలయ పాల్గొన్నారు.

నీలకంఠ పురంలో తహసీల్దార్ గ్రామ సభ

విశాలాంధ్ర-కురుపాం: అర్హులైన ప్రతి ఒక్కరూ జగనన్న గృహాలు కోసం ధరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్ సూచించారు. గురువారం నీలకంఠ పురం సర్పంచ్ ఆరిక. మన్మథరావు అధ్యక్షతన హౌసింగ్ పై గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇంకా శాస్వత ఇళ్ళు లేకుండా అర్హులైన నిరుపేదలు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

రేపు సూర్యనారాయణమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండల కేంద్రమైన ఎస్.కోట గ్రామంలో ఉన్న శ్రీసూర్య దేవాలయంలో మార్గశిర మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు గురువారం తెలిపారు. సూర్య భగవానుని మూలవిరాట్ కు ప్రత్యేక సుగంధ ద్రవ్యములతో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్వామివారికి జలాభిషేకం కూడా నిర్వహిస్తున్నామని అన్నారు.

ఆశాల పోస్టుల కుదింపు అమానుషం : ఏపి ఆశ వర్కర్స్ యూనియన్

200 మందికి ఒక వాలెంటరు, 2500 మందికి ఒక ఆశా వర్కరా...

కుదింపు వైఖరిపై ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిటూ) ఖండన

విశాలాంధ్ర-బెలగాం : ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కపట మోసం ప్రదర్శించిందని ఇది చాలా అమానుషమని 200 మంది ప్రజానీకానికి ఒక వాలంటరీని నియమించిన ప్రభుత్వం 2500 మంది ప్రజానీకానికి ఒక ఆశా వర్కర్ ఏ విధంగా వైద్య సేవలు అందిస్తుందో రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలని ఈ నిర్ణయం ఆశా వర్కర్ల పోస్టులు గుర్తింపుతో పాటు, వారందించే వైద్య సేవలపైన తీవ్ర ప్రభావం చూపుతోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వి. ఇందిరా, కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు టి. కృష్ణవేణి, ఎం. గౌరీ అన్నారు. గురువారం పత్రికలలో ఆశ పోస్టులకు కుదింపు వార్తలను తీవ్రంగా ఖండిస్తూ స్థానిక సుందరయ్య భవనంలో ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్థిక భారం తగ్గించుకునే పేరుతో ఆశా వర్కర్ల పోస్టులను కుదించాలనే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని, ఇప్పటివరకు 800 మంది జనాభాకు ఒక ఆశ వర్కర్ మాత్రమే వైద్య సేవలు అందించేవారని ఇకపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ జనాభా సంఖ్యను 2500 పెంచడం వైద్య సేవకులపై తీవ్ర మానసిక ఒత్తిళ్లకు గురి చేయడమేనని ఇది చాలా దుర్మార్గమని వాపోయారు. పాదయాత్ర సందర్భంలో వైద్య సేవలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలియజేసిన జగన్మోహన్ రెడ్డి నేడు జనాభా ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టులను పెంచాల్సి ఉంది కానీ ఉన్న పోస్టులను పెరిగిన జనాభాకు అనుగుణంగా కుదించడం చాలా అమానుషమని మండిపడ్డారు. ప్రభుత్వ సేవలు అందించడానికి, ఓట్ల చేర్పింపు లెక్కింపులకు ప్రతి 50 కుటుంబాలలో ఉన్న 200 మంది ప్రజానీకానికి ఒక వాలంటరీ నియమించినప్పుడు, ఒక్క ఆశ వర్కర్ 2500 మంది ప్రజానీకానికి వైద్య సేవలకు వైద్య సేవలు అందించడం ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. కరోనా సమయంలో కూడా మహమ్మారిని ఎదిరించి కొండ గిరిజన ప్రాంతాలలో అనేక సందర్భాల్లో కూడా సేవలు అందించిన ఘనత ఆశ వర్కర్లకు ఉందని అటువంటి వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ కుదింపు నిర్ణయం ప్రక్రియ అనుసరించడం చాలా దౌర్భాగ్యమని దీనిని బట్టి వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహించిందో స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు పునరాలోచించి కుదింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే రోగాన్ని నివారించినట్టు ప్రభుత్వాన్ని కూడా నివారించగలమని హెచ్చరించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే సుస్థిర అభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: యూనిసెఫ్, సార్డ్స్ సంస్థల సౌజన్యంతో యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో నీరు, పారిశుద్ధ్యం,పరిశుభ్రత అనే అంశాలపై ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు మరియు పౌర సమాజ సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు మాట్లాడుతూ మానవ సమాజం మనుగడకు ఆరోగ్యమైన వాతావరణం ఎంతో అవసరం అన్నారు .అలాంటి వాతావరణానికి అవసరమయ్యే సహజ వనరుల్లో ఒకటైన నీటిని మనమే కలుషితం చేసుకొని ఆ కలుషిత నీటిని తాగి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు .నీటిని వృధాచేయకూడదు అని నీటియొక్క ప్రాముఖ్యతను గురించి మన భావితం లావారికి తెలిసేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు .ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని చెత్తను పారవేసే విధానాలను గురించి అందరికీ తెలియజేయాలన్నారు .కరోనా వ్యాధి మనకు ఎంతో నేర్పిందని మనం మరిచిపోతున్న వ్యక్తిగత శుభ్రతల్లో ముఖ్యమైన చేతుల శుభ్రతను గురించి తెలియజేసిందన్నారు.అలాగే ప్రజలంనుండి సేకరించిన తడి,పొడి చెత్తల్లో పొడిచెత్తను ఇటుకల తయారీలోనూ ,పొడిచెత్తను ఎరువు తయారీకీ ఉపయోగిస్తున్నట్లు తెలియజేసారు .అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు .కార్యక్రమం అమలులో మరియు కార్యక్రమ నిర్వహణలో ప్రజలు, వివిధ సంఘాల సభ్యులు భాగస్వాములై కొవ్వూరు సుస్థిర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాబోయే మూడు నెలల్లో పట్టణంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతస్థాయిలో చేపట్టి పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిదంగా నీరు,పారిశుద్ధ్యం పరిశుభ్రతలపై ప్రజలలో అవగాహన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పౌర సమాజానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామర్థ్య పెరుగుదలకు కృషి చేస్తున్న యూనిసెఫ్, సార్డ్స్ సంస్థలకు స్థానికంగా సహకరిస్తున్న యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మరింత ఎక్కువమంది ప్రజలకు చేరేలా భవిష్యత్తులో మరింత విస్తృత ప్రచారం చేయాలని యునిసెఫ్ సంస్థను కోరారు. ప్రజలు ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి చెత్తను విభజించాలని తడి చెత్తను ఎరువుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగం బాగా తగ్గించి ప్లాస్టిక్ కవర్లు వాడకం పూర్తిగా నిలిపివేయాలని, ఈ కవర్లో పడేసే కూరగాయలు వంటి వ్యర్థాలను తిన్న ఆవులలో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి స్కూల్ పిల్లలకు, మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి భావి తరాలకు మంచి పునాది వేయాలని కోరారు. యూనిసెఫ్ సంస్థ ప్రతినిధి శ్రీమతి చంద్రకళ గారు యూనిసెఫ్ సంస్థ బాలలు మరియు మహిళల అభివృద్ధి కోసం 192 దేశాలలో పనిచేస్తుందని, పౌష్టికాహారం, నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత మరియు ఆరోగ్యం రంగాలలో ప్రజలలో అవగాహన, శిక్షణ, సామర్థ్యాలను పెంపొందించుటకు కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఏఐఐబి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ పట్టణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదల ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వాష్ ప్రాజెక్టులోని భాగస్వామ్యులైన 50 మున్సిపాలిటీలోని ప్రభుత్వ అధికారులకు,ప్రజాప్రతినిధులకు,పౌర సమాజ సభ్యులకు అవగాహన, సామర్థ్యం పెంపుదల అంశాలపై కృషి చేస్తున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎస్వీ కృష్ణారావు, సార్డ్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ ,కెపాసిటీ బిల్డింగ్ కోఆర్డినేటర్ చంద్రకళ , ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ జగన్ మోహన్ రావు, సోమేశ్వరరావు , శానటరీ ఇన్స్పెక్టర్ ,ఫెసిలిటేటర్ లండా వరలక్ష్మి , మెప్మా ఆర్ పి లు, సి ఆర్ పి లు,మహిళా మండలి అధ్యక్షురాలు, యూనిసెఫ్ సిబ్బంది, ఎన్ సి వై ఎస్ సంస్థ సిబ్బంది, కౌన్సిలర్లు, ఆరోగ్య సిబ్బంది ,ఇంజనీరింగ్ శాఖ అధికారులు, అంగన్వాడీ సూపర్ వైజర్స్ ,టీచర్లు వివిధ సంస్థల సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతుబజార్ వద్ద అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-బెలగాం : స్థానిక రైతుబజార్ రోడ్డులో గల బడ్డీ అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది రావడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. బడ్డీ ప్రక్కనే పెట్రోలు బంకు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, పాన్ షాప్, చిన్నహోటల్ ఉన్నాయి కానీ ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం గానీ ఆస్తి నష్టం గానీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బడ్డీ మాత్రం కాలిపోయింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సివుంది.

మక్కువ మండలంలో ఆత్మహత్య చేసుకున్న విఆర్వో కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం: బుధవారం జరిగిన జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు ఏవీ లేనట్టు కార్మిక, ఉద్యోగులపై వేధింపులలో భాగంగా సర్కిలర్లు, మెమోలు జారీ చేయడం సరైంది కాదని వీటిని రద్దు చేయాలని సిపిఎం పార్టీ కోరింది. మొన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం దాడి నేడు చిరుద్యోగులపై సర్కారు పని భారం పెంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక వ్యతిరేక వైఖరిని చాటుకుంటుందని ఈ వైఖరిని ఖండిస్తున్నామని సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా జిల్లా కమిటీ కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, బంటు దాసు పాల్గొన్నారు.

రేషన్ అంటే కేవలం బియ్యమేనా?

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ అంటే కేవలం బియ్యం మాత్రమేనా?అని మన్యం జిల్లా అభివృద్ధి వేదిక కన్వీనర్ పి.రంజిత్ కుమార్ ప్రశ్నించారు. గురువారం ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పార్వతీపురం లో కేవలం రేషన్ బియ్యం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రేషన్ లో బియ్యం తో పాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలని రంజిత్ కుమార్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, పౌర సరఫరా శాఖ లు స్పందించాలని విజ్ఞప్తి చేసారు.

ప్రతి ఒక్కరికి అరోగ్య రక్షణ అవసరం.......

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. దుర్గా కళ్యాణి పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం హెమోగ్లోబిన్ పరీక్షలను వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హెమోగ్లోబిన్ పరీక్షలను చేయించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గా కళ్యాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ హెమోగ్లోబిన్ పరీక్షలు అవసరమన్నారు. హెమోగ్లోబిన్ వలన ఆరోగ్య పరిస్థితి తెలుస్తుందని జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. హెమోగ్లోబిన్ మెరుగు పరుచుటకు గుడ్లు, మాంసాహారం, కేరట్, పచ్చని ఆకుకూరలు, బఠాణీ, చిక్కుడు గింజలు వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి కె. విజయ గౌరి, రక్త నిధి వైద్యులు డా.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

డిఐఒ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర-బెలగాం : సీతానగరం మండలం ఇప్పలవలస, పాపమ్మవలస గ్రామాల్లో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. వైద్య సిబ్బంది చేపట్టిన ఆరోగ్య తనిఖీలు, రక్త పరీక్షలను పరిశీలించారు. ముఖ్యంగా బిపి, షుగరు, హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి గర్భిణీలకు ఆరోగ్య తనిఖీ నిర్వహించారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం కాలేయ వ్యాధితో బాధపడుతున్న రోగిని పరిశీలించి డా. జగన్మోహన్ తగు ఆరోగ్య సూచనలు చేశారు. కదలలేని స్థితిలో వున్న రోగులను ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహారిక, ఎంపిటిసి సభ్యులు గుల్ల శంకరరావు, వైద్య సిబ్బంది , 104 సిబ్బంది దుర్గాప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

బాయ్స్ ఆర్సీఎం సప్లమెంటరీ ఫీజులు ప్రభుత్వ బాలికల పాఠశాలలోనే కట్టాలి

విశాలాంధ్ర-బెలగాం : బాయ్స్ ఆర్సీఎం పాఠశాలలో పదో తరగతి ఫెయిలై సప్లమెంటరీ పరీక్షలు రాయాలనుకునే విద్యార్థులు పరీక్ష ఫీజులు పట్టణంలోని బెలగాంలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రకటన ద్వారా తెలిపింది. గురువారం ఎస్ఎఫ్ఐ పార్వతీపురం జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్ మాట్లాడుతూ పార్వతీపురం పట్టణంలో గల బాయ్స్, గర్ల్స్ ఆర్సీఎం ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం మూసివేసి 8నెలలు గడిచినప్పటికీ సప్లమెంటరీ పరీక్షలు రాయాలనుకునే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యామ్నాయం విద్యాశాఖ అధికారులు చూపించకపోవడంతో డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు డిఈఓ, కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన చేపట్టి వినతిపత్రం ద్వారా ఆవేదన తెలిపారని దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే రాష్ట్ర యంత్రాంగంతో మాట్లాడి ఫీజులు ఎక్కడ కట్టాలో ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించి ప్రభుత్వ బాలికల పాఠశాలకు ఆదేశాలు జారీ చేశారని, సప్లమెంటరీ విద్యార్థులందరూ ఈనెల 28 తేదీ గడువు కావున వెంటనే ఫీజులు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. దీనిపై స్పందించి ఆలస్యమైన విద్యార్థులకు ప్రత్యామ్నాయం చూపిన విద్యాశాఖ అధికారులకు, కలెక్టరుకు విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఉచితాలతో యువత జీవితాల్లో వెలుగులు రావు: మాధవి

విశాలాంధ్ర-భోగాపురం : ఉచితాలతో యువత జీవితాల్లో వెలుగులు రావని జనసేన నాయకురాలు లోకం మాధవి అన్నారు. యువతకు 25 ఏళ్ల బంగారు భవిష్యత్తు అందించడమే జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయం. ఈ ఆశయానికి అనుగుణంగా నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో ప్రణాళికా బద్ధంగా యువతకు ఉద్యోగాలు కల్పన, అలాగే ప్రతి ఒక్క కుటుంబానికి నికర ఆదాయాన్ని అందించే దిశగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. చదువుకున్న యువకులు పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు అనుభవిజ్ఞులైన అధ్యాపక బృందం చే ఉచిత శిక్షణ అందిస్తాం. నియోజకవర్గ పరిధిలో కనీసం 500 మంది అయిన ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించే దిశగా శిక్షణ ఇస్తామ న్నారు. అలాగే గత ఐదు సంవత్సరాలుగా స్థానిక యువతకు ముఖ్యంగా సాఫ్ట్వేర్ ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. యువత ఆర్థిక స్వావలంబన సాధించి వారు కొంత మందికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా తయారుచేసే ఈ బృహత్తర కార్యక్రమం నిరంతరాయంగా సాగుతుందని ఈ అవకాశాలను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు వినియోగించుకొని భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలన్నారు. 12 జనవరి 2022 న యువశక్తి కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రణస్థలం విచ్చేస్తున్నందువల్ల జనసేన అభిమానులకు ముందుగానే పండగ వస్తుందని, ఈ సందర్భంగా 26 డిసెంబర్ 2022 నుంచి నియోజకవర్గంలో ఉన్న యువకులతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని 110 పంచాయతీల నించి 110 టీములు పాల్గొనాలని, గెలుపొందిన వారికి భారీ బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల జనసేన మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.